# అంతా నా మేలుకే

నేనెల్లప్పుడు యెహోవాను సన్నుతించెదన్
నిత్యము ఆయన కీర్తి నా నోట నుండున్ - (2)
అంతా నా మేలుకే - ఆరాధనా యేసుకే
అంతా నా మంచికే - తన ఛచిత్తమునకు తల వంచితే (2)
అరాధన ఆపను - స్తుతియించుట మానను - (2)
స్తుతియించుట మానను

చరణం 1:
కన్నీల్లే పానములైన - కఠిన దుఃఖ బాధలైన
స్థితిగతులే మారిన - అవకాశం చేజారిన  (2)
మారదు యేసు ప్రేమ - నిత్యుడైన తండ్రి ప్రేమ - (4)
//అంతా నా మేలుకే//

చరణం 2:
ఆస్తులన్ని కోల్పోయిన - కన్నవారే కనుమరుగైన
ఊపిరి బరువైన - గుండెలే పగిలినా  (2)
యెహోవా  యిచ్చెను - యెహోవా తీసికొనెను - (2)
ఆయన నామమునకే - స్తుతి కలుగు గాక - (2)
//అంతా నా మేలుకే//

చరణం 3:
అవమానం ఎంతైన - నా వారే కాదన్న
నీవు తప్పు ఎవరున్నారు ఆకాశమందునా ? (2)
నీవు నా కుండగా - ఏది నాకక్కర లేదు - (4)
//అంతా నా మేలుకే//

చరణం 4:
సంకల్పాన పిలుపొంది - నిన్నే ప్రేమించు నాకు
సమస్తము సమకూడి - మేలుకై జరుగును (2)
యేసుని సారూప్యము నేను పొందాలని - (2) అనుమతించిన
ఈ - విలువైన సిలువకై - (2)
//అంతా నా మేలుకే//

చరణం 5:
నీవు చేయునది - నాకిప్పుడు తెలియదు
ఇక మీదట నేను - తెలిసికొందును (2)
ప్రస్తుతము సమస్తము - దుఃఖ కరమే - (2)
అభ్యసించిన నీతి - సమాధాన ఫలమే - (2)
//అంతా నా మేలుకే//